తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** మండలంలోని అనంతారం గ్రామంలో ఇటీవల మరణించిన కమ్మరి ప్రమీల కుటుంబాన్ని ఎంపిటిల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్ పరామర్శించి వారి కుమారులైన వెంకటాచారికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యుత్ ప్రధాన కార్యదర్శి కోల ప్రవీణ్‌కుమార్ గౌడ్, మచ్చ కృష్ణ, చింతల నర్సిరెడ్డి, మచ్చ వెంకటేష్, కట్కమోజు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :**



పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భువనగిరి సబ్ డివిజన్ ఏడిఈ ఆనంద్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా డిఈ మల్లికార్జున్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు ఏ సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే విద్యుత్‌ను పొదుపుగా వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కడారి వెంకటేష్, సామాజిక కార్యకర్త, కవి రచయిత రాచరాజు జయప్రకాష్‌రావు, పట్టణ ఏఈ హరినాధ్ సగ్గు, రూరల్ ఏఈ శ్రీనివాస్, టెక్నికల్ ఏఈ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించాలి

**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** ఈ నెల చివరిలోగా ఆయిల్‌ఫామ్ సాగు రైతు లబ్దిదారులను క్షేత్రస్థాయిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ ఉద్యావన అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యావన అధికారులు, ఎరువుల డీలర్లు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులకు నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై శిక్షణ, అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జనవరి నుండి ప్రారంభించే ఆయిల్ ఫామ్ సాగు కార్యాచరణకు జిల్లాలో మొత్తం 5800 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 769 మంది రైతుల ద్వారా 3861 ఎకరాలను గుర్తించడం జరిగిందని, మొత్తం 6500 ఎకరాలకు ఈ నెల చివరిలోగా లబ్దిదారులను గుర్తించాలని, ఇందుకోసం వ్యవసాయ విస్తరణ అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తూ రైతులకు అర్థమయ్యే విధంగా ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కలిగించి ముందుకు వచ్చే విధంగా చూడాలని, వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వరి కోతలు దాదాపు అన్ని చోట్ల పూర్తవుతున్నందున సంప్రదాయ సాగు నుండి అధిక ఆధాయం దిశగా రైతులను మళ్లించేందుకు ఇది మంచి తరుణమని, రైతు వేదికల ద్వారా రైతులను సమావేశపరచి ఆయిల్ ఫామ్ సాగు విధానాలు, పంట దిగుబడి, వచ్చే లాభాలను విశదీకరించాలని, ఆయిల్ ఫామ్ సాగు కోసం అందించే సబ్సిడీలను వివరించాలని, రూ.193 విలువగల ఆయిల్పామ్ మొక్కను సబ్సిడిపై రైతుకు రూ.20 కి అందించడం జరుతుందని, తోటలో నిర్వహణకు మొదటి నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు రూ.5250 సంవత్సరానికి రాయితీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంటల సాగుకై మొదటి నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు రూ.5250 చొప్పున సంవత్సరానికి రాయితీ ఇవ్వడం జరుగుతుందని, డ్రిప్ ఇరిగేషన్ సంబంధించి 80 శాతం నుండి 10 శాతం వరకు రాయితీ అందించబడుతుందనే విషయాలను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించాలని, ఆయిల్ ఫామ్ సాగుకు సమాయత్తం చేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో ఆయిల్ ఫామ్ అధికంగా సాగు అవుతున్నదని, అక్కడి రైతులతో ఫోన్ల ద్వారా ఇక్కడి రైతులతో మాట్లాడించేందుకు, సాగుకు ప్రోత్సహించేందుకు వ్యవసాయ అదికారులు తగిన చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో వుండాలని, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి ప్రతివారం ఆయిల్పామ్ సాగు ప్రగతిని సమీక్షించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడిలు, గ్రామ



పంచాయతీలలో కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధంగా వ్యవసాయ విస్తరణాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే యాసంగిలో రైతులు జీవన ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు పొందేలా, వరి సాగులో విత్తనాలు వెదజల్లే పద్ధతిని రైతులలో ప్రోత్సహించేలా విస్తరణ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, టిఎస్ ఆయిల్ ఫెడ్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :**



నవంబర్ 27,28,29 తేదిల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం గొరిగె నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గోద శ్రీరాములు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాకముందు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను నేటి పాలకులు తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తు కార్మికుల పొట్టగొడుతున్నారన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా మొదటి రోజు 27న 10 వేల మందితో బారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌరు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, చక్క వెంకటేష్, ఏశాల అశోక్, సోమన సబిత, ఇంజ హేమలత, దాసరి లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, ముదిగొండ బస్వయ్య, కొండమడుగు బాలయ్య, పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయడానికి డివైఎఫ్ఐ ముందుంటుంది

**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :**




డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో అనాధలకు పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటయోధుడు ఉరికంబాన్ని ముద్దాడిన బ్రిటీష్ వాళ్లపై విరోచిత పోరాటాలు చేసిన భగత్‌సింగ్ పుట్టిన ఉద్యమాల గడ్డ పంజాబ్ రాష్ట్రంలోని లుతినియాలో 1980లో ఆవిర్భవించిన డివైఎఫ్ఐ నేడు దేశ్యాప్తంగా ఒక కోటి 25 లక్షల సభ్యత్వం కలిగిన అతిపెద్ద యువజన సంఘం దేశ వ్యాప్తంగా విద్య,ఉపాది లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణి చేశారు. దేశవాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు ఎండి.సలీం, నరేష్, అనిల్, మధు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మూడు వేల కిలోమీటర్ల మైలురాయి దాటిన షర్మిల

**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్తానం పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు మైలురాయికి చేరుకుంటున్న శుభ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ వైఎస్ షర్మిలకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం అతహార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల తెలంగాణ రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను చూసి రాజన్న సంక్షేమ పాలనను తీసుకురావాలనే లక్ష్యంతో జులై 8, 2021లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించి అక్టోబర్ నెలలో పాదయాత్ర మొదలుపెట్టడం జరిగిందని, డిసెంబర్ నెలలో కోవిడ్ నిబంధలు, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో తాత్కాలికంగా విరామం తీసుకుని తిరిగి మార్చ్ 2022 పాదయాత్ర మొదలుపెట్టారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి షర్మిల పోరాటం చేస్తుందని, నిరుద్యోగుల పక్షాన నిలబడి దీక్షలు చేస్తుందన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 03 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా స్వామివారి ఆలయంలో కార్తీక గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, దీపప్రార్ధనలు, హారతులు, పంచామృతాభిషేకములు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివివిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 3 ప్రభాతవార్త**

మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి ఓటమి ఖాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఏడాదిలో సాధారణ ఎన్నిక తెచ్చి రాజగోపాల్‌రెడ్డిని పావుగా వాడుకుందన్నారు. వేల కోట్ల కాంట్రాక్ట్ కోసం తల్లి లాంటి కాంగ్రెస్‌ని వీడి స్వలాభం కోసం బిజెపిలో చేరి ద్రోహం చేశాడని ఆరోపించారు. రాజగోపాల్ తీరు నియోజకవర్గ ప్రజలు గుర్తించి అధికార టిఆర్ఎస్‌తో కమ్యూనిస్టుల పొత్తు ప్రజల్లో బలం పుంజుకుందన్నారు. రైతు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే బిజెపి ప్రమాదకరమైన పార్టీ అని, నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకున్నట్లు తెలిపారు. ధనబలం, నిఘా సంస్థలు, దౌర్జన్యలకు పాల్పడ్డ బిజెపి గెలుపుపై ఆశలు వదులుకొని ఎన్నిక రద్దు చేయాలంటుందన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డబ్బీకార్ మల్లేష్, మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాండు, శశిధర్‌రెడ్డి, సీతారాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తా: డిఈ వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని డిఇ అయితగోని వెంకటేశ్వర్లు అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మిర్యాలగూడ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదుల పరిష్కర సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, అంబుడ్స్‌మెన్ ద్వారా విద్యుత్ సమస్యలు పరిష్కరం చేసుకోవచ్చునన్నారు. వినియోగదారుల సామర్థ్యం పెంపు పొదుపు కొరకు ఐఎస్ఐ పంపుసెట్లను వాడాలని కోరారు. గృహ వినియోగదారులు ఎల్ఈడి, బీఈఈ ప్రమాణిక విద్యుత్ పరికరాలు వాడాలని, నాణ్యమైన సామాగ్రి వాడి విద్యుత్‌ను పొదుపు చేయడంతో పాటు ప్రమాదాలు తగ్గించాలని కోరారు. విద్యుత్ చౌరం నేరమని, వినియోగదారులు, రైతులు తమ సమస్యలను దరఖాస్తు ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బిల్లులు ఎక్కువ, తక్కువ, ఎస్‌సి, ఎస్‌టికి సంబంధించిన ప్లాన్ అమలు, లైన్ల మార్పిడి, ట్రాన్స్‌పార్మర్ల ఏర్పాటు, ఓవర్‌లోడ్, లోఓల్టేజి సమస్యలు, స్తంభాలు ఏర్పాటు తదితర సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదు చేయగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి వేణుగోపాల్, రెవిన్యూ అధికారి జాన్, రెవిన్యూ అధికారులు బాబురావు, తోట వెంకటేశ్వర్లు, ఎఇలు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కిషన్‌లాల్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, లైన్‌ఇన్స్‌పెక్టర్లు మారం శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌ని కలిసిన ఎన్ఎస్‌యుఐ నేత

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త**



భారత్ జోడో యాత్రలో భాగంగా గురువారం కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌ని కలిసినట్లు మిర్యాలగూడకు చెందిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన యాత్రకు మంచి స్పందన లభిస్తుందన్నారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కేంద్రంపై వత్తిడి పెంచాలని రాహుల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నిరసన

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 3 ప్రభాతవార్త** గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దూనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఫ్లేకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 8ఏళ్లు అవుతున్నప్పటికీ పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో అబద్దపు మాటలు చెప్పి లంబాడిల ఓట్లను దండుకోవడం అలవాటుగా మారిందన్నారు. ఎన్నికల ముందు దరఖాస్తులు స్వీకరించిన నాయకులు ముఖం దాటేశారని, తక్షణమే పట్టాలు మంజూరు చేయకపోతే ఉద్యమాలు చేస్తామన్నారు.

## టాయిలెట్ చైర్స్ పంపిణి



**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** తుక్కాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో మర్రి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో వృద్దులకు టాయిలెట్స్, చైర్స్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మ మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి మల్లేశం, గ్రామ సెక్రెటరీ రాజు, వార్డు సభ్యులు జనగాం మహేష్, పాల క్రాంతి గౌడ్, జనగాం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజియే రాజమార్గం :ఎస్సై

**మోటకొండూర్, నవంబర్ 03 ప్రభాతవార్త :** రాజిమార్గమే రాజమార్గమని రాజిపడితే ఇద్దరూ గెలిచినట్లేనని ఎస్సై రాగి మదుసూదన్ అన్నారు. ఈ నెల 12 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో కోర్టు కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. వివరాలకు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

## కార్యవర్గ సభ్యులుగా రామచంద్రు

**మోటకొండూర్, నవంబర్ 03 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఊరడి రాంచంద్రు హమారి అండ్ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా హమాలి వృత్తిలో కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. హమాలి కార్మికుల సమస్యలపై జరిగిన అనేక ఉద్యమాలో అఖిల భారత రైతు కూలీ సంఘం, తదితర ప్రజా సంఘాల కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఈయు సభ్యులు, హమాలిలు, కార్మికుల పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూర్, నవంబర్ 03 ప్రభాతవార్త :** మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మెంట నర్సయ్య గత కొద్ది రోజుల క్రితం చనిపోవడంతో తన కుమారున్ని మెంట పరుషరాములు స్నేహితులు 2006-07 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు వారి కుటుంబానికి రూ.10,116 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసు మత్స్యగిరి, పరుషరాములు, వారి స్నేహితు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

**- హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి**

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 03 ప్రభాతవార్త**




దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి కోరారు. ఆయన గురువారం నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గృహస్థులు కార్తీక మాసం సందర్భంగా దేవాలయాలకు, విహార యాత్రలకు, శుభకార్యాలకు, వివిధ ప్రాంతాలకు వెళ్లేసమయాలలో పక్క ఇంటివారికి గానీ, పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యులందరు బయటకు వెళ్లిన సమయంలో ఇంటి మెయిన్ గేట్‌కు తాళం వేసి వెళ్లడం ద్వారా ఎవరు లేరనే విషయం దొంగలకు అర్థమవుతుందన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి చేపడుతున్న గృహాలకు రక్షణ కోసం స్వల్ప ఖర్చయ్యే సిసికెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే భద్రత ఏర్పడుతుందన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆన్‌లైన్ మోసాలు అధికమవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనాఫోన్ చేసి బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాన్ నెంబర్ అడిగినా తెలియజేయవద్దన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానా స్పందంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై దాడులు చేయడం అప్రజాస్వామికం

**- ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు**

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 03 ప్రభాతవార్త** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై భౌతిక దాడులు చేయడం అప్రజాస్వామికమని జనసేన ఉమ్మడి నల్లగొండజిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పవన్ కళ్యాణ్‌పై జరుగుతున్న దాడులు, నివాసం వద్ద రెక్కీ నిర్వహించడంపై రెండు తెలుగు రాష్ట్రాలలోని అభిమానులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఆయన భద్రతను దృష్టిలో ఉంచుకొని స్పెషల్ కేటగిరి భద్రత కల్పించాలని కోరారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యంగా తేల్చుకోవాలని గానీ భౌతిక దాడులు చేయడం సరికాదనాన్నరు. ఈ కార్యక్రమంలో నాగాచారి, శ్రీను, మచ్చ పవన్‌కళ్యాణ్, దాసరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి నవంబర్ 03 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై పెట్టిన కేసును ఎత్తివేయాలి




**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** జర్నలిస్టుపై పెట్టిన కేసును ఎత్తివేయాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖాజా పసియొద్దిన్ అన్నారు. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో వార్త సేకరణకు వెళ్లిన చౌటుప్పల్ నవతెలంగాణ రూరల్ విలేకరి పిశాటి.నాగరాజ్ రెడ్డిపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియడల ఐఖ్య కార్యాచరణకు పిలుపునిచ్చి జిల్లా స్థాయి ఉద్యమం నిర్వహించడానికి వెనకాడేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మోహమ్మద్ షానుర్, ప్రధాన కార్యదర్శి ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహ్మాన్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు రావు, జిల్లా కార్యవర్గసభ్యులు ఇప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్టేట్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం



**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** భారతీయ స్టేట్ బ్యాంకు స్టేషన్ రోడ్డు భువనగిరి ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం ప్రాంగణంలో పెన్షనర్స్‌కి ఉచిత కంటి జనరల్ హెల్త్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల అనీల్, ఎండి.ప్రశాంత్ హాస్పిటల్, డాక్టర్ సుమన్ కంటి వైద్య నిపుణులు పాల్గొని పెన్షనర్స్‌కు వైద్య సలహాలు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు శాఖ చీఫ్ మేనేజర్ రవిశేఖర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పెన్షనర్స్‌కు ఇస్తున్న సదుపాయాలు, సర్వీసెస్, ఇన్వెస్ట్‌మెంట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది డిబిఎం ప్రేమ్‌కుమార్, డిప్యూటి మేనేజర్ సునిత, సుబ్రమణ్యం, పెన్షనర్ల సంఘం సెక్రెటరీ రేకల ఆనందం, పట్టణ అధ్యక్షులు తాదూరి కిష్టయ్య పాల్గొన్నారు.

## టిడి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి




**భువనగిరి, నవంబర్ 03 ప్రభాతవార్త :** దనుర్వాతం, కోరింత దగ్గు వ్యాధుల నుండి రక్షణ పొందుటకు టిడి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటి సమావేశంలో ఆమె అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 7 నుండి 19 వరకు జిల్లాలోని 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 789 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ,10వ తరగతి చదువుతున్న 19544 మంది పిల్లలకు దనుర్వాతం కోరింత దగ్గు వ్యాధి నివారణకు టిడి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు ముందుకు వచ్చి తప్పనిసరి తమ పిల్లలకు వ్యాక్సినేషన్ వేయించేలా కార్యాచరణ చేపట్టాలని గ్రామస్థాయిలో ఆశ, ఏఎన్ఎంల సహకారంతో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి 5వ, 10 తరగతి చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారందరూ వ్యాక్సినేషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడికి వెళ్లని పిల్లలకు 10 నుండి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించి అంగన్వాడి కేంద్రాల్లో వాక్సిన్ వేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె.మల్లికార్జున్‌రావు, విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా ఏరియా ఆస్పత్రి డాక్టర్ చిన్నా నాయక్, ఈడి ఎస్సి కార్పోరేషన్ శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అదికారి సునంద, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ పరిపూర్ణాచారి, డాక్టర్ సుమన్‌కళ్యాణ్, డాక్టర్‌వినోద్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 03 ప్రభాతవార్త :**



పురపాలక కేంద్రంలోని 6వ వార్డు పద్మనగర్ కాలనీకి చెందిన దుద్దుకూరి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. గురువారం పోచంపల్లి టై అండ్ డై అధ్యక్షులు తడక రమేష్ ఆర్థిక సహాయం అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరుచుకుని దళారుల బారిన పడొద్దని నాయకులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి: ఎంపీటీసీ

**పెన్‌పహాడ్ నవంబర్ 03 ప్రభాతవార్త:**



గ్రామానికి చెందిన భూ కబ్జాదారుడు మాజీ సర్పంచ్ భర్త ఇటుకల నాగేంద్ర భర్త ఇటుకల శ్రీనివాస్ వరి మెదల చోరీకి గురయ్యాయని చేసిన అసత్య ఆరోపణల ను మానుకోవాలని స్థానిక ఎంపీటీసీ ధీరావత్ నాగు నాయక్ అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తాను సర్వే నంబర్ 131/9లో ఉన్న 15 ఎకరాల 33 గుంటల భూమిని గత కొంత కాలం క్రితమే గ్రామానికి చెందిన అనిరెడ్డి భాస్కర్రెడ్డి, సుగుణమ్మల వద్ద తనతోపాటు గ్రామానికి చెందిన పల్లె వెంకన్న కొనుగోలు చేయడం జరిగిందని ఇంకా పూర్తిగా డబ్బులు కట్టని కారణంగా రిజిస్ట్రేషన్ కాలేదని కానీ అదే సర్వే నంబర్లో చింతల వెంకట్రెడ్డికి చెందిన మూడెకరాల నాలుగు గుంటల భూమి ఉండగా దానిలో నుండి రెండు ఎకరాల ముప్పై గుంటల భూమిని ప్రతాపరెడ్డికి అమ్మడం జరిగిందని మిగిలిన భూమిని పద్నాలుగు గుంటల భూమిని ఆయన ద్వారా ఇటీవల పట్టా చేయించుకున్నా వ్యక్తి శ్రీను అదే భూములో ఉండకుండా హద్దులు మార్చి వేరే చోట ఉన్న భూమిని తనదేనని అసత్యఆరోపణలు చేయడం సరైంది కాదని ఇలాంటి వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సైకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, పల్లె సైదులు, బొల్లక సైదయ్య, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కారు జోరుకు కమలం బేజారు

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా కారు జోరుకు కమలం బేజారు అన్ని ఆలేరు టీ ఆర్ ఎస్ పార్టీ సినియిర్ నాయకులు వస్పరి మల్లేశం అన్నారు. గురువారం న స్థానిక విలేకరి తో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో టీ ఆర్ ఎస్ పార్టీ కి తిరుగు లేదని, బీజేపీ పార్టీ ఓటర్ల ను మద్యానికి, డబ్బులకు ఎంత మభ్యపెట్టిన ప్రలోభానికి గురిచేసిన గెలిచేది తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక భారీ మెజారిటీ తో గెలుపొందడం ఖాయం అని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెరాస పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, 6వ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్ హార్దిక సహాయం అందజేత

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



ఆలేరు పట్టణ కేంద్రంలో పురపాలక 4 వ వార్డు కాటమయ్య నగర్‌లో బేతి సత్యనారాయణ ఇటీవల మగ్గం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురైన విషయాన్ని తెలుసుకొని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారం తో వారి కుటుంబానికి 37500/-హార్దిక సహాయం గురువారం న అందజేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, బీజని మధు, పార్టీ ఆర్గనైసింగ్ సెక్రటరీ కూతాటి అంజన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు కటకం సిద్దిరాజు,, 4వ వార్డు అధ్యక్షులు సత్తయ్య గౌడ్, ఎండి ఫయాజ్, దుడుక గణేష్, గట్టు శ్రీను, యూత్ అధ్యక్షుడు టింకు, ఆరె సతీష్, వార్డు కుల నాయకులు మార్గం వెంకటేష్, చిట్టిమిల్ల వెంకటేష్, మార్గం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గుంతలు పూడ్చివేత

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త**



ఆలేరు పట్టణ కేంద్రంలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో రత్నాల వాగు కల్వర్టు కింది నుండి వెళ్లే ద్విచక్ర వాహనా దారులు చోదకులకు ఏర్పడుతున్న ఇబ్బందులను గమనించి 8వ వార్డ్ కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి, సంతోష్ సొంత నిధులతో గురువారం గుంతలును పూర్తి వేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. కల్వర్టు కింది నుండి 8 , 9 ,10 ,11 12 ,వార్డుల ప్రజలు నిత్యం అటు నుంచి ఇటు ఇటు నుంచి అటు వైపు వెళ్తూ వస్తూ ఉంటారు , ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లలు తీసుకుపోయి, తీసుకొని వచ్చేటప్పుడు , తల్లిదండ్రు లు చాలా ఇబ్బంది పడుతుండేవారు , వారి బాధలను గమనించి తానే స్వయంగా దగ్గరుండి స్థానిక యువకులతో కలిసి మరమ్మతులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ యువజన సంఘం నాయకులు. బాసని ఉమాకాంత్. అందె భరత్ కుమార్ . కటకం బాలరాజు. గుజ్జ కృష్ణ తేజ. ఎండీ లతీఫ్. కటకం సాయి గణేష్. చింటూ. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో వైజ్ఞానిక స్పృహ చెకుముకి దోహదం

**చెకుముకి సంబురాల పోస్టర్ ఆవిష్కరణ**
**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**
**సూర్యాపేట నవంబర్ 3 ప్రభాతవార్త**



విద్యార్థులలో వైజ్ఞానిక స్పృహకు చెకుముకి ఎంతో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా విద్యా శాఖాధికారి అశోక్ తో కలసి చెకుముకి పోటీ పోస్ట ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబురాలు సందర్బంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో వైజ్ఞానిక స్పృహను పెంపొందిస్తూ భావి భారత శాస్త్రజ్ఞులుగా మలుచుటకు జ్ఞన విజ్ఞాన వేదిక కృషి చేయాలని సూచించారు. జిల్లాలో 8వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు పాల్గొనుచున్నారని పాఠశాల స్థాయి నవంబర్ 18, మండలస్థాయి 22, జిల్లాస్థాయి 27 తేదీలలో అలాగే సిరిజిల్లాలోని రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 9,10 మరియు 11 తేదీలలో జరుగుతుందని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా, రాష్ట్ర కమిటి అధ్యక్షులు జి. రమేష్ బాబు, షేక్. జాఫర్, సభ్యులు నారాయణ రెడ్డి, డి. జనార్దన్ , కె. శ్రవణ్ కుమార్, ఆంజనేయులు, ఈ. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**
**సూర్యాపేట నవంబర్ 3 ప్రభాతవార్త**



జిల్లాలో ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం మొబైల్ అప్లికేషన్ యాప్ పై శిక్షణ కార్యక్రమం మరియు సూపర్వైజరి సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చేసే సేవల వివరాలు, పనుల వివరాలు, నెలవారి రిపోర్టులు మరియు లబ్ధిదారుల యొక్క పూర్తి వివరాలను ఈ అప్లికేషన్ యాప్ ద్వారా చేయడం జరిగిందని, ప్రతిరోజు అంగనవాడి కేంద్రానికి వచ్చే లబ్ధిదారులు ఎలాంటి సేవలు పొందుతున్నారు, ఎన్ని రోజులు పొందారు అన్ని విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందనే వీలును ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. సరైన సమయంలో సరైన పర్యవేక్షణలో అంగన్వాడి సేవలు మరింత విస్తృతపరచడానికి ఈ యొక్క అప్లికేషన్ యాప్ దోహదపడుతుందని తెలిపారు. అంగనవాడి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వాటి వివరాలు తెలుసుకోవడం సులభతరం అవుతుందని క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు సమీక్షలు చేసుకోవడానికి కల్పించే విధంగా ఈ అప్లికేషన్ ని రూపొందించడం జరిగిందని, అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న రిజిస్టర్ల పద్ధతికి స్వస్తి పలికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి ఈ అప్లికేషన్ యాప్ ద్వారా వారికి పని భారం ఒత్తిడి తగ్గుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమంపై అవగాహన కూడా కల్పించడం జరిగిందని అలాగే ఈ యొక్క కార్యక్రమం ద్వారా ఐదు సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల పై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని దీని ద్వారా ప్రతి బిడ్డ వయసుకు తగ్గ బరువు పెరుగుతున్నాడా లేదా తెలుసుకొని తీవ్ర పోషణ లోపంతో బాధపడుతున్న వారికి పర్యవేక్షణతో అనుబంధ పోషక ఆహారం అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పోషక విలువలు, విధివిధానాలు కు సంబంధించిన బ్రోచర్స్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి.డి. ఐసీడీస్ జ్యోతి పద్మ, ఐటీ కోఆర్డినేటర్ రవికుమార్, సిడిపిఓలు విజయలక్ష్మి, విజయ్ చంద్రిక, కిరణ్మయి, శ్రీజ, వాణి, రూప, సాయి గీత, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, జిల్లాలోని అంగనవాడి సూపర్వైజర్లు, టీచర్లు, జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**రాజపేట నవంబర్ 3 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం లోని రాష్ట్ర నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై దాడి చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ పెరగోగుల వినోద్, జిల్లా ఓబీసీ మోర్చా, నాయకులు కుమ్మరి లక్ష్మణ్, సంపత్, బీరప్ప, జనసిదులు, చింతం వేణు , సాధనబోయిన శంకర్, టాటా సియారి కోయ, మధు, కోయ ఉపేందర్, వజ్జల భరత్, బూరుగు శేఖర్ రెడ్డి, కోయ ఉపేందర్, కులపాక రాములు, ఉప్పరి మల్లేశం, గొల్లపల్లి సాయి, కొన్ని విజయ్, గాండ్ల శంకర్, రాజపేట సీనియర్ ,నాయకులు మాజీ సర్పంచ్ బిల్లకుదురు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకుంటూ పునీతులైతున్న భక్తులు

**యాదగిరిగుట్ట, నవంబర్ 3 ప్రభాతవార్త**







యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని కార్తీక మాసం గురువారం విశేషమైన రోజు కావడంతో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తుల కోలాహలం కొండపై నెలకొంది. మొక్కు కళ్యాణాలు, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ,తలనీలాల సమర్పణ, మొక్కు బ్రహ్మోత్సవాలు ,అష్టోత్తర పూజలు, వేద ఆశీర్వచనం సేవలు, అన్నప్రసాద వితరణ, విష్ణు పుష్కరిణి స్నానాలు, అభిషేక పూజలు, కార్యక్రమాలను భక్తులు అధిక సంఖ్యలో చేపట్టారు. కార్తీక మాసంలో స్వామివారి చెంతన కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారి చెంతన గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం దర్శనం చేసుకున్నారు. స్పటిక లింగం వద్ద పలువురు భక్తులు అష్టోత్తర పూజలు నిర్వహించారు. వివిధ కైంకర్యాల ద్వారా యాదాద్రి దేవస్థానం కు 21,06,765 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. పలువురు వీఐపీలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. విఐపి బ్రేక్ దర్శనం ద్వారా భక్తుల అధిక సంఖ్యలో సామిని దర్శించుకుని కేవలం ఐదు నిమిషాల్లో స్వామివారి దర్శనం, ప్రత్యేక హారతి పూజలు జరపడం తమకు సంతోషము ఉందని భక్తులు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు భక్తులకు వసతి ఏర్పాట్లు కల్పించారు.

# జిల్లా కలెక్టర్ పమేలాసపతి ఆకస్మిక సందర్శన

**యాదగిరిగుట్ట , నవంబర్ 3 ప్రభాతవార్త**





యాదగిరిగుట్ట మండలం కాచారం ఉన్నత ప్రాథమిక పాఠశాలలను ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి బువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు .ప్రాథమిక పాఠశాలలో 4,5 తరగతుల విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించి పదాలను బోర్డ్ మీద రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగవ తరగతి విద్యార్థులు ఇంగ్లీషులో ఇంకా మెరుగుపడాలని ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుమలతకు పలు సూచనలు అందజేశారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి ఆవరణలో పారిశుద్ధ్య చర్యలను పరిశీలించారు. అన్ని తరగతులను పెరిగిన కలెక్టర్ 8 వ, తరగతి మినహా మిగిలిన విద్యార్థులతో తరగతి గదిలో పలు సబ్జెక్టులపై ప్రశ్నలు వేశారు. బోర్డుపై లెక్కలు రాసి జవాబులు రాబట్టారు. వారి అభ్యసన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమలాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి కాచారంలోని రెండు పాఠశాలల్లో ఉపాధ్యాయురాలుగా విద్యార్థిగా వివరించారు. బోర్డుపై లెక్కలు రాసి టీచర్ గా బోధన చేయడంతో పాటు విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. అదేవిధంగా విద్యార్థుల మధ్య బెంచి పై కూర్చుని విద్యార్థినిగా వ్యవహరించి విద్యార్థులతో బోధన చేపట్టారు అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

**-టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**
**దేవరకొండ నవంబర్ 03 ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, వంట గ్యాసు ధరను పెంచిన కేంద్ర సర్కారుకు ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పాలని రామన్న ఇచ్చిన పిలుపుకు నిబద్ధతగా ఆచరించి చూపిన మునుగోడు ఆడబిడ్డలు అని ఆయన తెలిపారు. దాదాపు 40 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి మరియు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

**దేవరకొండ నవంబర్ 03 ప్రభాతవార్త:**



దేవరకొండ పట్టణంలో ఉన్న మునగాల కొండలరావు (ఎంకెఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ పర్యవేక్షణ బృందం గురువారం సందర్శించారు, ప్రిన్సిపాల్ సిహెచ్ రామరాజు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో న్యాక్ బృందానికి ఘన స్వాగతం పలికారు, న్యాక్ బృందం చైర్మన్ డాక్టర్ రజినిష్ శర్మ , కోఆర్డినేటర్ డాక్టర్ ఆశాజ్యోతి కలకనూరి, సభ్యులు డాక్టర్ అక్రూబ సైకియాలు కళాశాలలోని సౌకర్యాలు, విద్యా బోధన , విద్యార్థుల హాజరు , పరిశుభ్రత , మౌలిక సదుపాయాలు, క్రీడాలు మొదలగు వివిధ విభాగాలను వారు పరిశీలించారు, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితో న్యాక్ బృందం సభ్యులు కళాశాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శారదా దేవి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# షిర్డి సాయి సన్నిధిలో భక్తులకు అన్నదానం

**శాలిగౌరారం, నవంబర్ 3 ప్రభాతవార్త**




కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నకిరేకల్‌లోని శ్రీ ఐశ్వర్య సాయి షిర్డి సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిసి మెంబర్ దేవరశెట్టి శ్రీనివాసులు, శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయు లు, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, ఆకవరం అశోకాచారి, గుండ్ల రామ్మూర్తి, రామడుగు వెంకట్రామశర్మ, వావిలాల రామలింగయ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్స శిబిరం

**కోదాడ రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త** మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులలో గర్భకోశ వ్యాధుల ఉచిత చికిత్స శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్, జిల్లా పశు వైద్యాధికారి డి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు పశు వైద్యశాఖ సేవలు, గర్భకోశ వ్యాధుల చికిత్సకు వాడుతున్న అత్యాధునిక పరికరాలు వాటి ఉపయోగాలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ గ్రామంలో పర్యటించి పశుగ్రాస పెంపకం, పాడి గేదెల పెంపకాన్ని పరిశీలించారు. పంచాయితీ కార్యదర్శిని వైకుంఠదామం, గ్రామపంచాయితీ సమస్యలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 30 గేదెలు గర్భకోశ వ్యాధులకు ఉచితంగా చికిత్స, గ్రామంలో ఉన్న దూడలకు సామూహిక నట్టల నివారణ చేసినట్లు మండల పశు వైద్యాధికారి నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిబ్బంది ఖాన్, సాయికృష్ణ, గోపాలమిత్రలు నాంచారయ్య, శ్రీను, ప్రసాద్, ఉపసర్పంచ్ జెట్టి లచ్చిరెడ్డి, పాడి రైతులు వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ సభ పోస్టర్‌ల ఆవిష్కరణ

**కోదాడ టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**



తెలంగాణ లంబాడి సేవా సమితి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర భారీ బహిరంగ సభ కరపత్రాలను గురువారం టిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కృషి చేసిన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి గిరిజన అభివృద్ధికి తోడ్పాటు అందించి గిరిజన బతుకుల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా సంజీవనాయక్, బాదావత్ సైదులు నాయక్, లంబాడీ సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

# తేజ విద్యాలయంలో విజిలెన్స్ అవగాహన మీద పోటీలు

**కోదాడ రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త**



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రిజర్వ్ బ్యాంకు ఆదేశాల మేరకు పాఠశాల స్థాయి అవగాహన సదస్సును గురువారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొమరబండ తేజ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలకు బ్యాంకింగ్ నిబంధనలు, ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు అంశాల మీద క్విజ్ కూడా నిర్వహించారు. ప్రథమ బహుమతిని 7వ తరగతి విద్యార్థులు సునందు, లిఖిత్‌లు ప్రతిభ కనబర్చి బ్యాగులు, జ్ఞాపికలను అందుకున్నారు. తరువాత విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు, యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ డి. శ్రీనివాసరెడ్డి, కె. ప్రదీప్‌బాబు, సీనియర్ మేనేజర్ రంజిత్‌కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ శైలజ, సీనియర్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభను విజయవతం చేయాలి

**నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త**



ఈ నెల 5న జరిగే ఆల్ హమాలీ వర్కర్స్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ స ందర్భంగా నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం తదితర గ్రామాల్లో కరపత్రాలు విడుదల చేశారు. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ హమాలీలకు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలన్నారు. స ంక్షేమం కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాల్సి న అవసరం ఉందన్నారు. జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, యాదగిరి, పీరయ్య, శ్రీనివాస్, రంజిత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా కుట్టు మిషన శిక్షణ

**నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో లేబర్ కార్డు ఉన్న వారికి ఎన్ఏసి ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కుట్టు మిషన్‌లో శిక్షణ ఇస్తున్నారు. గురువారం 30 మందికి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. మొదటి నెల రోజుల పాటు కుట్టడంలో బేసిక్స్ నేర్పుతారు. ఆ తరువాత మిషన్‌లపై శిక్షణ ఇస్తారు. మూడు నెలల శిక్షణ పూర్తి అయిన తరువాత కుట్టు మిషన్‌లు అందజేయనున్నారు. సర్టిఫికెట్‌లు కూడా శిక్షణ పొందిన వారికి అందజేస్తారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు శిక్షణను ఉపయోగించుకోవాలని ఎడి అసీఫ్, కరుణసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మేకల నాగరాజు, టీచర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాయిబాబా మంది వార్షికోత్సవ వేడుకలు

**నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిర 21వ వార్షికోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించారు. దాతల సహకారంతో రెండు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. 4న ఉదయం బాబా వారికి మంగళస్నానం, సుప్రభాతసేవ, కాగడా హారతి, విఘ్నేశ్వర పూజ, సాయినామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 5న పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్ర నామ పూజ, సత్సంగం, ఆధ్యాత్మిక సందేశాలు, భజనలు, తీర్థప్రసాదాల వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయడంతో పాటు బాబా వారి కృపకు పాత్రులు కావాలని ట్రస్టు సభ్యులు కోరారు.

# గొర్రెలు, మేకల పెంపకందారులకు నగదు బదిలీ చేయాలి

**మునగాల, నవంబర్ 3 ప్రభాతవార్త**



గొర్రెలు, మేకల పెంపకందారులకు రాష్ట్ర వ్యాప్తంగా నగదు బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రేపాల, నర్సింహులగూడెం, జగన్నాథపురం గ్రామాల్లో గొల్ల కురుమలు, యాదవుల, గొర్ల కాపరుల సమస్యలను అధ్యయనం వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న గొర్రెలు, మేకల పెంపకందారుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. గొర్రెలు, మేకల పె ంపకందారులకు నగదు బదిలీ చేయాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపరులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, డిడిలు లేకుండా నగదు బదిలీ చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవాలని, గొర్రెలకు పథకం అమలు చేయాలని, మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను సొసైటీలో చేర్చి ఆ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బత్తుల మధు, రామకృష్ణ, మల్లయ్య, జానయ్య, మెంతబోయిన వీరయ్య, కోడి వెంకన్న, శ్రీనివాస్, వెంకన్న, వీరబోయిన సైదులు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.